

# ఆయుధం కవిత్వం


కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# ఆయుధం కవిత్వం

(దీర్ఘకావ్యం)

కవిశిరోమణి

ఆచార్య రావికంటి వసునందన్

**Ayudham Kavitwam**
by ***Kavishiromani***
**Prof. Ravikanti Vasunandan**

First Edition: **2007**
**© Writer**
Copies: **1000**

Cover Design: **M. Ramesh**

Price: **Rs. 50/-**

For Copies:

1. **All Branches of Vishalandhra**
2. **Praja Shakthi Book House**
   Hyderabad & Its all Branches
3. **Navodaya Book House**
   Opp. Lane to Arya Samaj Mandir, Koti, Hyderabad
4. **Telugu Book House**
   Opp. Lane to Arya Samaj Mandir, Koti, Hyderabad
5. **Andhra Saraswatha Parishat**
   Tilak Road, Hyderabad
6. **Book Links**
   Near YMCA, Narayanaguda, Hyderabad
7. **Disha Book Centre,** Chikkadpally, Hyderabad.
8. **Sahachara Book Mark,** Baghlingampalli, Hyderabad-44.
9. **Prof. Ravikanti Vasunandan**
   Dr.B.R. Ambedkar Open University
   Road No.46, Jubilee Hills, Hyderabad-33.
   Cell: 9849852182

*Printed at:*

**Vipla Computer Services**
*(Designers & Multicolour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044.
Ph. +91-40-2765 4003, 2767 6910

# 1

*నన్నయనుండి నాతరందాకా*
*ముక్కోటి తెలుగుకవులు*
*ఆశీర్వదించిన ధన్యజీవిని నేను!*
*నా ఆయుధం కవిత్వం*
*మంచిని పెంచడానికి చెడును తుంచడానికి,*
*ఎన్ని మెరుపులు? ఎన్ని విరుపులు? ఎన్ని చరుపులు?*
*గిలిగింతలు పులకింతలు ఎంతెంతలు!*
*ప్రతిపదంలో,*
*గర్విస్తాను స్మృతిలో అపస్మృతిలో*
*కవినై కళ్లు తెరిచినందుకు,*
*నీరసంకాదు సరసం*
*ఖేదం కాదు మోదం*
*విధ్వంసం కాదు వినిర్మాణం*
*నా కన్నీటికి వేలమెట్లు ఎవ్వరూ కొట్టలేని గట్లు,*
*మెరిపిస్తాను మురిపిస్తాను మరపిస్తాను*
*కురిపిస్తాను కవనజీవన రసామృతధారలను*
*బొట్లు బొట్లుగా కోట్లు కోట్లుగా*

# 2

ఎన్ని పురిటి నొప్పులు నాకు
జనపదాలనూ, శిలాపథాలనూ
అగణిత పర్వాలనూ అగమ్యగోచర నిగమాగమాలనూ
మానవ జీవన విధానాలనూ మానిత ధర్మమార్గాలనూ
పిండి పోసే ప్రయత్నంలో
ఆగ్రహం నిగ్రహం అనుగ్రహం
అదిమిపట్టిన పేగుపొత్తిళ్లలో,
అవిరళ శబ్దశాసనవేత్తను
సుమనోహర భావవిన్యాస యుగకర్తను
నాలోలేని
సూక్తులు లేవు
చమత్కృతులు లేవు
పోకడలు లేవు
రసనిష్యంది నళిననాళ విధానాలు లేవు,
నడిపిస్తాను కథను
భారతభారతీ హృదయపద్మం వికసించగా
మానవేతిహాసశిఖరాలు మిన్నుల విహరించగా
నిష్కర్షగా నిర్దేశిస్తాను
మనిషి మనుగడ మధురాతి మధురంగా
యుగాంతం దాకా.[1]

# 3

*మార నిరోధ "కుమారసంభవం" దర్శిస్తాను*
*శివకథా కవితా పరంపరల హర్షిస్తాను*
*నా సాటి నేనే! ప్రకృతి వర్ణనలకు*
*నాకు పోటీ నేనే! రమణీయకల్పనలకు*
*మెరుగు పెడుతూ పూర్వకవితా సౌవర్ణహారాలకు దేశ్యభిమానంతో*
*ముందుపడుతూ అపూర్వ కథాసంవిధాన బంధాలతో* [2]

# 4

*భవ్య కవిత్వ సారథిని నేను*
*మతావేశానికీ నవ్యవిశ్వాస కోశానికీ వారధిని నేను*
*నిబంధనలు ఛాందసాలు పాతపుంతలు మూసేస్తూ*
*భక్తి కవిత్వ సరస్వతి ద్విపదాలకు పాలపుంతలు పూసేస్తూ*
*దేశీయ వైఖరుల జానుతెనుగు జాలువారిస్తూ,*
*శివ జటాజూటం కుప్పించి దూకే సురగంగ*
*నిర్నిరోధ భావప్రపంచ భాస్వరతరంగ*
*నా విన్యాస రీతి*
*నా రాజమార్గానికి నేనే కర్తను*
*భావితరాల సంచలనాలకు నేనే ద్రష్టను*[3]

# 5

*పలికే శబ్దాన్ని*
*పాడే శబ్దాన్ని*
*అలతి అలతిగా ఆడిస్తాను*
*నటనావైదుష్య రీతుల్లో*
*ఉభయకవిత్వ శిల్ప భంగిమల్లో*
*వట్టి చేతులతో ఈదేస్తాను సాగరాన్ని*
*పట్టి పట్టి పోస్తాను పాత్రల్లో*
*సంభాషణా చాతుర్యాన్ని*
*లోకోక్తులు లోకరీతులు లోకపాలనలు కోకొల్లలు*
*నాకవితలో*
*వేయితలలు విప్పుకొని,*
*నిధిని నేను పవిత్ర కవిత్వ శక్తికి*
*అవధిని నేను విషయవిన్యాసాలకు వేదాంతోపన్యాసాలకు*
*కాలదోష విష పరిహారాలు చేస్తూ*
*హరిహరనాథతత్త్వ పరిష్క్రియలు పేరుస్తూ*
*రాజులకే రాజ్యం సమకూరుస్తూ*[4]

## 6

*మహాకవిత్వ సంధిబంధాలు జోడించే అశ్వినీ దేవతను*
*ప్రబంధ పరమేశ్వరుడను*
*అనుసరిస్తాను నీడలా ఏ సరళినైనా*
*ముడివేస్తాను మహాకవిత్వ సాగర నౌకను ఏ తీరానికైనా*
*నిరామయం నిరంజనం నా భవతారక రమ్యరచన*
*నిరంతరం సంపూర్ణం నా సదాశయధిషణ*[5]

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1910**

* * *

**Read other books of Prof. R. Vasunandan @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kavishiromani+Acharya+Ravikanti+Vasunandan&id=722**